ప్రజల మాట ప్రగతి బాట

బెల్లంపల్లి నియోజకవర్గం

# బీఆర్ఎస్‌కు ప్రజలే బలం..

- కాంగ్రెస్‌కు నోట్ల కట్టలే బలం
- బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- కాసిపేటలో భారీ ర్యాలీ, రోడ్ షో



కాసిపేట : రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య, ఎంపీ వెంకటేశ్

కాసిపేట, నవంబర్ 14 : బెల్లంపల్లిలో బీఆర్ఎస్‌కు ప్రజలే బలమని, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ మాత్రం నోట్ల కట్టలే బలమని బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మంగళవారం కాసిపేట మండల కేంద్రంలోని కాసిపేట, ముత్యంపల్లిలో భారీగా బీఆర్ఎస్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు భారీగా తరలిరావడంతో కాసిపేట, ముత్యంపల్లి గులాబీ మయమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోల్‌లో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడారు. ఎన్నికల వేళ డబ్బుల సంచులతో వచ్చి ప్రజలను కొనే కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలను తిప్పి కొట్టి మీలో ఒక్కడిని, నిత్యం మీకు అందుబాటులో ఉండే నాకు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో జరిగిందంతా శూన్యమన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామని, రోడ్లు, బ్రిడ్జీలు నిర్మించుకున్నామని తెలిపారు. గతంలో రోడ్లే లేవని, మనం వచ్చాక రోడ్లు వేసుకున్నామన్నారు. తెలంగాణలో చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి ఏం మాట్లాడుతున్నాడో అతనికే అర్థం కావడం లేదని, కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ చేయకుండా తెలంగాణలో ఇస్తామని చెబుతున్నారని, వారిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్నారన్నారు.



కాసిపేట: ఎమ్మెల్యే చిన్నయ్యను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు

గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే డబ్బులు ఇచ్చి గెలిచేందుకు వచ్చాడని, ఇది ప్రజలు గమనించాలన్నారు. ఇక్కడే పుట్టిన, ఇక్కడే పెరిగిన, ఇక్కడే సేవ చేస్తా, ఇక్కడే చస్తానని అన్నారు. కానీ వాళ్లు ఇక్కడ ఉంటారా ? అని అన్నారు. వాళ్లకు డబ్బుల అండ, నాకు ప్రజలే అండ అని, వ్యాపారికి పేద, రైతు బిడ్డకు, పేదలకు మధ్య పోరు జరుగుతుందన్నారు. డబ్బున్న వ్యాపారులు, డబ్బులకు అమ్ముడుపోయిన నాయకులు ఒక వైపు అని, పేదలు ఒక వైపు అని, ప్రజలు ఆలోచించి

బెల్లంపల్లి, నవంబర్ 14: తాండూర్ మండల బీజేపీ అధ్యక్షుడు రామగౌని మహీధర్, ఉపాధ్యక్షుడు రాహుల్, బూత్ అధ్యక్షుడు రాకేశ్, నాయకులు సాయి సంతోష్, క్రాంతితో పాటు వివిధ మోర్చాల మండల నాయకులు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం రాత్రి బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నివాసంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి ఎంపీ వెంకటేశ్ నేతకానితో కలిసి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రం అభివృద్ధి అగ్రస్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోయిన మరికొంత మంది నాయకులు గ్రామాల్లో ఉన్నారని, వారికి కూడా బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గడపగడపకూ వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమాగౌడ్, నిరంజన్, సంతోష్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుర్గం చిన్నయ్య సతీమణి జయతార

**దుర్గం చిన్నయ్య గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం**
**- బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి**

తాండూర్, నవంబర్ 14: బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య గెలుపుతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్, బోయపల్లి ఎంపీటీసీ మాసాడి శ్రీదేవి అన్నారు. మండలంలోని బోయపల్లిలో మంగళవారం సర్పంచ్ భీమ సునీత, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బెల్లంపల్లి నియోజకవర్గంలో పదేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, కొత్తగా మ్యానిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకూ ఓటర్లకు వివరిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్‌కు అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తున్నదని శ్రీదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, పార్టీ గ్రామ అధ్యక్షుడు రుకుం తిరుపతి, సోషల్ మీడియా వారియర్ రుకుం ప్రసాద్, నాయకులు వేల్పుల శంకర్, దాడి బాలాజీ, ఇస్తారీ, కొమ్ము మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

**నెన్నెల మండలంలో..**

నెన్నెల, నవంబర్ 14 : నెన్నెల మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. మండలంలోని కుశ్నపల్లిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన దుర్గం చిన్నయ్య కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల, పీఏసీఎస్ చైర్మన్ మల్లేశ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సాగర్ గౌడ్, స్థానిక నాయకులు రాంచందర్, ప్రతాపరెడ్డి, మొండన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాండూర్: బోయపల్లిలో ప్రచారం చేస్తున్న బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, సర్పంచ్ భీమ సునీత



నెన్నెల : కుష్నపల్లి గ్రామంలో..

కాంగ్రెస్ అభ్యర్థులు గడ్డం వినోద్ చెన్నూర్‌లో ఐదు సార్లు పోటీ చేస్తే ఒక్కసారి గెలిచాడని, ఆ తర్వాత తుక్కు తుక్కుగా ఓడించారన్నారు. వాళ్లు వ్యాపారాలు చేసుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఎన్నో కంపెనీలు ఉన్న వివేక్, వినోద్ కుటుంబం వేరే రాష్ట్రంలో కంపెనీలు పెట్టి తెలంగాణలో ఎందుకు పెట్టి ఉపాధి కల్పించడం లేదన్నారు. ఇక్కడ ఓట్లు కావాలని, వేరే దగ్గర కంపెనీలు పెడుతారా ? అని ప్రశ్నించారు. ఇక్కడ వాళ్ల ఓట్లు కావాలి కాని ఇక్కడి వాళ్లకు మీరు మాత్రం ఏమి చేయరా ? అని ఆగ్రహించారు. దళితులమని చెప్పుకునే వారు, వారి దగ్గర పని చేసే వాళ్లు ఒక్కరు కూడా దళితులు, గిరిజనులు, బీసీలు లేరని, వాళ్ల దగ్గర పని చేసే వారంతా అగ్ర వర్ణాలనే పెట్టుకున్నారన్నారు. వాళ్ల రాజకీయం వాళ్ల అస్తులు కాపాడుకోవడానికే తప్ప ప్రజలకు ఏమీ చేయరన్నారు. కరోనా సమయంలో నేను, బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో సేవలు అందించామని, కాని కష్టాల్లో ప్రజలు ఉన్నప్పుడు గడ్డం వినోద్, వివేక్ ఇటు వైపు ఎప్పుడూ రాలేదని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మీలో ఒక్కడినైనా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి, దీవించాలని కోరారు. ఈ మేరకు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు జై బీఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేస్తామని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీపీ రొడ్డ లక్ష్మి, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రం రావు, సహకార చైర్మన్ నీలా రాంచందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, సర్పంచులు ఆడె బాదు, ధరావత్ దేవి, ఎంపీటీసీ అక్కెపల్లి లక్ష్మి, ఉప సర్పంచులు బోయిని తిరుపతి, పిట్టల సుమన్, అగ్గి సత్తయ్య, జాడి రాంచందర్, సురేందర్, మద్దివేణి వేణు, ఉప సర్పంచ్ పానగంటి అశోక్, లంక లక్ష్మణ్, ఉస్కమల్ల గోపాల్, , బలరాం, రేషవేణి మల్లయ్య, ఏల్పుల గంగ, మలెత్తుల సందీప్, బోయిని మల్లయ్య, ప్రశాంత్, మడిపల్లి తిరుపతి, రాజేశం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లోకి బీజేపీ తాండూర్ మండల అధ్యక్షుడు**

**ఉచిత కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**
**-ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి జయతార**

బెల్లంపల్లి, నవంబర్ 14: రైతాంగం, పరిశ్రమలు, అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య సతీమణి జయతార అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో ఆమె ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి దుర్గం చిన్నయ్యతోనే సాధ్యమని తెలిపారు. మూడవసారి చిన్నయ్యను గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. తొమ్మిదిన్నరేళ్లలో బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో పరుగులు పెడుతున్నదని వెల్లడించారు. శివారు వార్డుల్లో కూడా అభివృద్ధి పనులు విస్తృతంగా జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు, తెలంగాణ జాగృతి నాయకులు సిద్ధంశెట్టి సాజన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

నస్పూర్, నవంబర్ 14 : ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కంట్రోల్ రూం, సీ విజిల్ యాప్, 1950 ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారం, దినపత్రికలు, కేబుల్ చానళ్లు, సోషల్ మీడియాలో ప్రదర్శించే ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌లను గుర్తించి లెక్కించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా, సజ్జన్ ఆర్‌లు అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ, మీడియా సెంటర్, కంట్రోల్‌రూం, సోషల్ మీడియా సెల్, వీడియో పరిశీలన గదులను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ రాహుల్, అటవీ అధికారి శివ్ ఆశిష్‌సింగ్, డీసీపీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌లతో కలిసి పరిశీలించారు. రిజిష్టర్‌లు, రికార్డులను తనిఖీ చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రకటనల కోసం చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి అనుమతించాలని తెలిపారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. కేటాయించిన ఎన్నికల విధులను అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు సంపత్‌కుమార్, వినిత, గిరిజన అభివృద్ధి అధికారి గంగరాం, సోషల్ మీడియా సెల్ సూపర్ వైజర్ సునీల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా పాటించేలా చూడాలి

నస్పూర్, నవంబర్ 14 : ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా, సజ్జనార్ అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్‌లు రాహుల్, మోతిలాల్, అటవీ అధికారి శివ్ ఆశిష్‌సింగ్, డీసీపీ సుధీర్‌రాంనాథ్ కెకన్, రిటర్నింగ్ అధికారి రాములతో కలిసి ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకుడు మాట్లాడుతూ నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. శాంతి భద్రత పరిరక్షణ, రోజు వారీగా రక్షణ చర్యల నివేదిక, బలగాల కేటాయింపు, శిక్షణ, రవాణా, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల అంచనా, బూత్ స్థాయి అధికారులను చైతన్య పరిచి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ నెల 18,19 తేదీల్లో రెండో విడుత శిక్షణ ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 3న కౌంటింగ్‌లో ప్రక్రియలో పాల్గొనే వారికి ఈ నెల 28న శిక్షణ ఇస్తామని తెలిపారు. సెక్టార్ అధికారులను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు జీపీఎస్‌తో కూడిన వాహనాలను ఏర్పాటు చేశామని, ఇందుకోసం 185 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నగదు పట్టివేత

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 14: బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల రాష్ట్రీయ రహదారిపై మంగళవారం వాహనాల తనిఖీ చేస్తుండగా సరైన ఆధారాలు లేకుండా లేకుండా ఎక్కువ మొత్తంలో కన్నాలబస్తీకి చెందిన తెల్ల సతీష్‌బాబు అనే వ్యక్తి నుండి రూ.1.75 లక్షలు, ఇంక్లైన్‌బస్తీకి చెందిన గొట్టె రాజనర్సు నుంచి రూ.2 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ బన్సీలాల్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న రూ 3.75 లక్షలను ఎఫ్ఎస్‌టీ టీం సభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా సరైన ఆధారాలు లేకుండా నగదు తరలిస్తూ పట్టుబడితే వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేస్తామని సీఐ బన్సీలాల్ తెలిపారు.